మెడికల్ షాపును అధికారులు ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ కథనానికి స్పందన



మహమ్మదాబాద్ : నవతెలంగాణ పత్రికలో గురువారం ప్రచురించినటువంటి కథనానికి"పాఠశాల విద్యార్థులచే మెడికల్ షాపులు అమ్మకాలు"అనే వార్తకు జిల్లా డ్రగ్ కంట్రోల్ శాఖ అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో గల రెండు మెడికల్ షాపులను వారు తనిఖీ చేశారు. మెడికల్ షాపులో రికార్డుల నిర్వహణ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు అమ్మితే దానికి తగ్గట్లు బిల్లులు ఇస్తున్నారా వంటి విషయాలపై విచారణ జరిపారు. ఫార్మసిసుట్లు కాకుండా ఇతర మరెవరైనా అర్హత లేనివి విద్యార్థులు...షాపులో మందులు అమ్ముతున్నారని విషయంపై వివరాలు సేకరించారు.మెడికల్ షాపులో తనిఖీల్లో తెలియని విచారణ వివరాలను నివేదిక రూపంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కు పంపించడం జరుగుతుందన్నారు. తాము పంపిన నివేదిక ఆధారంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు డ్రగ్ ఇనెస్పక్టర్ షేక్ రబియా తెలిపారు. నిబంధనలను అతిక్రమించిన డాగ్, కాస్మోటిక్ యాక్టు ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని డ్రాగ్ కంట్రోల్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డ్రగ్ ఇనెస్పక్టర్ రష్మీ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి : సీఐటీయూ

నవతెలంగాణ- జడ్చర్ల



రేపు సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్‌ఆఫీస్ ముట్టడి చేయనున్నట్టు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26 వేల-రూపాయలు ఇవ్వాల న్నారు. ఫిక్స్ వేతనంరూ. 18 వేలు నిర్ణయిం చాలన్నారు. జడ్చర్ల నియోజక వర్గంలో ఉన్న ఆశా కార్యకర్తలు అందరూ ఉదయం 10 గంటలకు స్థానిక ఎంపీ డీవో కార్యాలయం ఆవరణకు చేరుకోగలరని ఆయన పిలుపునిచ్చారు.

పాలమూరులో త్రిముఖ పోటీ

- ఉద్దండులు బరిలో ఉండే అవకాశం
- క్రియాశీలకం కానున్న ముదిరాజ్, ముస్లీం,వామపక్షాల ఓట్లు
- ఎన్నికలో పోటీ చేసేందుకు కొత్త నాయకులు



ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయ పార్టీల సమీకరణలు మారుతున్నాయి. సామాజికి వర్గాల వారిగా సమావేశాలు నిర్వహించి మద్దతును కూడగట్టేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోనే మహబూబ్‌నగర్ నియోజకవర్గంపై అందరి దృష్టి పడింది. ఉమ్మడి జిల్లా కేంద్రమేగాక ఇక్కడి నుంచి ఉద్దండలు పోటీ పడుతున్నారనే చర్చ సాగుతోంది. ఈసారి బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ పడే అవకాశాలున్నాయి. గెలుపోటములపై ముస్లీం, ముదిరాజ్ సామాజిక వర్గాలతో పాటు వామపక్షల ఓట్లు కీలక ప్రభావం చూపే అవకాశాలున్నాయి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల బరిలో ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక శాఖామంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ మూడోసారి బరిలో నిలువబోతున్నారు.ఇప్పటికే ఆయనకు అదిష్టానం టికెట్ ఖరారైంది.అఫిడవిట్ ట్యాంపరింగ్ చేశాడని అనుచరులు భూకబ్జాలకు పాల్పడ్డారని ఇలా అనేక ఆరోపణలున్నాయి. అయినా... ఈసారి విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలనే దూకుడుతో ఉన్నారు. ప్రతి రోజు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తూ.. ప్రయివేటు కార్యక్రమాలలోనూ... పాల్గొంటున్నారు. అయితే ఈసారి ఏలాగైనా మంత్రి గెలుపును కట్టడి చేయాలన్న ఊపుతో ఇటు కాంగ్రెస్, అటు బీజేపీలు పావులు కదుపుతున్నాయి. ఉద్దండులను నిలిపి మంత్రిని ఓడించి చరిత్రలో నిలువాలనే కసితో వివిధ రాజకీయ పార్టీలు పనిచేస్తున్నాయి.

కాంగ్రెస్ నుంచి మహబూబ్‌నగర్ నియోజవర్గం నుంచి కాంగ్రెస్ తరుపున పోటీ చేయడానికి ఆశావాహుల సంఖ్య పెరుగుతోంది. గతంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన ముస్లీం సామాజిక వర్గానికి చెందిన ఓబేదుల్లా కోత్వాల్ మరో సారి పోటీ పడుతున్నారు. ఇప్పటికే పలు సార్లు పోటీ చేసి ఓడిపోయారు. యువ నాయకుడు పాతికేళ్లుగా కాంగ్రెస్‌కు సేవలు అందిస్తున్న సంజీవ్ ముదిరాజ్ పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. పీసీసీకి దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్‌లో ఉండి బీజేపీలో చేరిన ఎన్పీ వెంకటేష్ తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. టికెట్ ఆశించిన వారిలో ఆయనొకరు. వినోద్‌కుమార్, రాఘవేందర్‌రాజులు అనితలు సైతం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరితో పాటు బీఎస్పీ, జనసేనల నుంచి సైతం పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీఆర్ఎస్ నుంచిగతంలో ఎంపీగా పనిచేసిన జితెందర్‌రెడ్డి అసెంబ్లీ బరిలో ఉండనున్నారు. అయితే ఇతనికి ఎంపీగా పోటీ చేయాలని ఉంది. అదిష్టానం మాత్రం ముందు వచ్చే ఎన్నికలోనే గెలిచి తమ సత్తా చాటాలని చెప్పడంతో ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు.

ముస్లీం, ముదిరాజు, వామపక్షాల ఓట్లు కీలకం

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ముస్లీం ముదిరాజ్, వామపక్షాల ఓట్లు కీలకం కానున్నాయి. ముఖ్యంగా అత్యధికంగా ముస్లీం ఓట్లు గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపుతాయి.. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం క్యాడర్ ఉంది. ఇక నియోజకవర్గంలో సీపీఐ(ఎం), సీపీఐ, న్యూడెమక్రసీ ఓట్లు ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ముఖ్యంగా సీపీఐ(ఎం) అనుబంధ సంఘాల ప్రభావం బలంగా ఉంటుంది. వీరు ఎవరికి మద్దతు ఇస్తే.. వారే ఎన్నికల్లో గెలిచే అవకాశాలున్నాయి. గతంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచిన నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నం అయ్యింది.

ఎన్ఎస్‌యూఐ మహబూబ్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షుడిగా ఎ.శ్రీరామ్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఎన్ఎస్ యూఐ విభాగం మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎ.శ్రీరామ్,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మణిరత్నం నియమితులయ్యారు. ఈమేరకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ నియామకపత్రం జారీ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎన్ ఎస్‌యూఐ అధ్యక్షుడు మహమ్మద్ అవేజ్ అహ్మద్ నియామకపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఎన్ఎస్ యూఐ నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్ఎస్‌యూఐను మరింతగా బలోపేతం చేయాలని కోరారు.అనంతరం ఎన్ఎస్‌యూఐ నాయకులను ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఉబేదుల్లా కొత్వాల్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు ఎన్ పీ వెంకటేశ్, బెక్కరి అనిత, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మహ్మద్ అవేజ్, అజ్మత్ అలీ, జహీర్, మూసా, ఖాదర్, ఉమర్ తౌఫిక్, ఇమ్రాన్, అమెర్ సోహిల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో డైట్ కళాశాల బ్రాంచీ విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలో రెండు రోజులపాటు జరిగి ఆదివారం ముగిసిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాల జీకే షోటోకాన్ బ్రాంచీ విద్యార్థులు పతకాలు సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ తెలిపారు. బ్లాక్ బెల్ట్ విభాగంలో సీనియర్ కరాటే విద్యార్థి దామోదర్ గ్రాండ్ చాంపియన్షిప్, బ్రౌన్ బెల్ట్ విభాగంలో అక్షయ్ కుమార్ గ్రాండ్ చాంపియన్ షిప్, టీమ్ కటాస్ విభాగంలో సంజయ్ టీమ్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆయా విభాగాల్లో 9 మంది విద్యార్థులు ప్రథమ, 6 మంది ద్వితీయ, 3 విద్యార్థులు తృతీయస్థానాల్లో నిలిచి పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను పిపి రఘుపతి, జీకే షోటోకాన్ చీఫ్ జి.క్రిష్ణయ్య. మాస్టర్లు ఇలియాజ్ బిన్ సిద్దిఖీ, తాజుద్దీన్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

మిడ్జిల్ : చికిత్స పొందుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీశైలం (17) గాంధీ ఆస్పత్రిలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం , మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన ఆనెగండ్ల శాంతయ్య పెంటమ్మ మూడో కుమారుడు శ్రీశైలం , మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత 15 రోజుల క్రితం పసిరికలు రావడంతో గోపాల్పేటకు వెళ్లి మందులు తీసుకొని చికిత్స పొందుతున్నారు. పసిరికలు తగ్గకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగాడు. హైదరాబాదులోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు తల్లి పెంటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.విద్యార్థి దశనుండే ఎస్ఎఫ్ఐలో చురుగ్గా పాల్గొనే వారని విద్యార్థులు తెలిపారు.

గుంతల మయంగా రోడ్డు : జూలపల్లి గ్రామస్తులు



మహమ్మదాబాద్ : మండల పరిధిలోని నంచర్ల గేట్ నుంచి జూలపల్లి వరకు గత 15 సంవత్సరాల క్రితం బీటీ రోడ్డు వేశారు. ప్రస్తుతం గుంతల మయంగా నడవలేని స్థితిలో ఉన్నామని జూలపల్లి గ్రామస్తులు తెలిపారు. సోమవారం ప్రజావాణిలో జూలపల్లి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.అత్యవసర పరిస్థితుల్లో కనీసం 108 అంబులెన్స్ వెళ్లలేని స్థితిలో ఉందని,నిత్యం ప్రజా ప్రతినిధులు చూస్తున్న ఏమీ పట్టనట్లుగా ఉంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. చిన్నపాటి వర్షానికి గుంతలు నీటితో నిండి ఎక్కడ గోతుందో తెలియక వాహనదారులు కింద పడడం తరచూ జరుగుతున్నాయని గ్రామస్తులు ప్రజావాణిలో విన్నవించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జి నర్సింలు,కే పాండు, వెంకటయ్య,బి రాజు,కేశవులు,శివ,మైబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవ తెలంగాణ -మిడ్జిల్

మండలంలోని వాడ్యాల గ్రామానికి చెందిన తంద్రికంటి నాగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు గడ్డల విజయ్ కుమార్ మృతులాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె ఆత్మ శాంతి చేకూరాలని నివాళులర్పించారు . అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తో కలిసి ఐదువేల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో , మాదారం మల్లయ్య, బీర్ల మల్లయ్య, గడ్డల రమేష్, నజీర్, అనగల్ల కృష్ణయ్య, బిరయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు కుష్టు రోగాన్ని నిర్మూలించేందుకు సహకరించాలి

నవతెలంగాణ - మహమ్మదాబాద్

ప్రతి ఒక్కరూ కుష్టు రోగాన్ని నిర్మలించేందుకు ప్రజలు సహకరించాలని ఆఫీసర్ డాక్టర్ జరీనా భాను తెలిపారు. 14 రోజులు కుష్టు రోగులకు గుర్తింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు రోగాన్ని గుర్తించేందుకు పరీక్షలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఎవరికైనా శరీరంపై మచ్చలను నమ్మరాదని వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. శరీరంలో నరాలపై ప్రభావం ఏర్పాటు కుష్టు వ్యాధి వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. గ్రామాల్లో విస్తృతంగా ఆశ వర్కల్ రచయి ఇంటింటికి వెళ్లి పరీక్షలు నిర్వహించే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం లు హన్మంతు, నరసింహారెడ్డి, మండల వైద్యాధికారి రహమత్ పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికులకు బైకులు, స్కూటీలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి
- కలెక్టరేట్ ముందు ధర్నా



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 20 లక్షల బైకులు స్కూటీలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ బిల్డింగ్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు నుంచి ప్రదర్శనగా వెళ్లి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, కలెక్టరు ఏవో శంకర్, ఏసీఎల్ యాదయ్య వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు లక్ష బైకులు మేడే సందర్భంగా ఇస్తామని హామీ ఇచ్చి రెండు మేడే సంవత్సరాలు గడిచిన నేటికీ బైకులు సరఫరా చేయలేదని ఆరోపించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల బైకులు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలోని 54 రకాల కార్మికులు క్లెయిమ్స్‌కు అప్లై చేసుకొని ఏళ్ల గడుస్తున్నా నష్టపరిహారాలు ఇవ్వడం లేదన్నారు. దేశంలో 40 కోట్ల మంది ఆధారపడి పని చేస్తున్నారని తెలిపారు. భవన కార్మికులకు ప్రమాదా బీమా 6 లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని, సాధారణ మరణానికి లక్ష 30 వేల నుంచి 5 లక్షల పెంచాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల సెప్టెంబర్ 5న లేబర్ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ అంజయ్య భవన్ ముందు భారీ ధర్నా నిర్వహిస్తున్నా మని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రాజ్ కుమార్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వరదగాలన్న, లక్ష్మయ్య ,రవికుమాం ",వెంకటేష్, హనుమంతు కృష్ణయ్య, వెంకటయ్య అంజి, గోపాల్, చంద్రయ్య, బుడ్డన్న పాల్గొన్నారు

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ద్వారా దళిత గిరిజనులకు సముచితస్థానం



మహబూబ్ నగర్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన దాని ప్రకారం దళితుల గిరిజనులకు సముచిత స్థానం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేవెళ్లలో సభలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించడం దళితులకు సూచిత స్థానం లభిస్తుందన్నారు. అంబేద్కర్ అభయ హస్తమని, 12 లక్షల ఆర్థిక సహాయాన్ని, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు 18, 12శాతం గా చేయడం, ఎస్సీలను ఏబీ సీడీలుగా వర్గీకరించడం, ప్రతి మండలంలో గురుకుల పాఠశాల ఇలా చదువుకున్న విద్యార్థులు అగ్రస్థానం కల్పించే విధంగా కాంగ్రెస్ ప్రణాళిక ఉందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వ మన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి,టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్వాల్, రాష్ట్ర ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, జహీర్ అత్తర్,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, ఎన్ పి వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగం నాయక్, శ్రీహరి నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు వసంత రాఘవేందర, మాజీ మహిళా అధ్యక్షురాలు బెక్కరీ అనిత మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో జైనల్లీపూర్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - మహబూబ్ నగర్

జడ్చర్లలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో మహబూబ్ నగర్ మండలంలోని జైనల్లీపూర్ గ్రామానికి చెందిన జీకే షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు సీనియర్ కరాటే మాస్టర్ బి.శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఈ పోటీల్లో దీక్షిత్, చంద్రకాంత్, శివకుమార్, లక్ష్మి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు, లాస్య, స్వాతి, శివాని, పవిత్ర, సిద్దార్థ్, కె. యోగి, చరణ్, జ్ఞానప్రియ ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం మాజీ సర్పంచ్ నరసింహులు, జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే క్లబ్ చీఫ్ జి. కృష్ణయ్య, కరాటే మాస్టర్ శ్రీధర్ గౌడ్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

'రెండు జిల్లాల్లో ఉపాధ్యాయ పోస్టులో భర్తీలో అన్యాయం'



మహబూబ్ నగర్ : నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్న ఉపాధ్యాయ ఖాళీలలో మహబూబ్ నగర్ జిల్లాలో అతి తక్కువగా చూయించడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, పాలమూరు పునర్నిర్మాణ పురం అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం రెండు జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఖాళీల కంటే కూడా 25శాతం ఖాళీలే చూయించడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో ఉపాధ్యా యులకు పదోన్నతులు ఇస్తే ఏర్పడే ఖాళీలను కూడా కలిపి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వవలసిందిగా వారు కోరారు. నారాయణపేట జిల్లాలో ప్రస్తుతం ఉన్న వాస్తవ ఖాళీలను ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇస్తే ఏర్పడే ఖాళీలను అన్నిటిని లెక్కించి వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

అ ది. కా ం

NOTICE TO RESPONDENT OF THE DAY FIXED FOR HEARING OF THE APPEAL.

IN THE COURT OF THE IV Addl.DISTRICT JUDGE AT MAHABOOBNAGAR.
A.S.No.12 of 2023

Between:
Varala Venkatesh (died)Per L.Rs., Varala Srinivas and another.
....Appellants.
And
Smt.Krishna Veni(died)Per L.Rs., Sai Baba and others.
.....Respondents

Appeal from the Judgment and Decree passed by the Court of Junior Civill Judge,Mahaboonagar dt.03-11-2022 in O.S.No.204/2000.

To
1.SaiBaba s/o late E.Balaiah,aged 57 years,o/c employee r/o H.No.6-52,Srinivasa Colony,Mahaboobnagar.
2.Smt.Indira w/o Shukla Kumar,aged 45 years,o/c house-hold,r/o H.No.8-8-217/172/A,New RakshapuramColony, near DRDA, Saibadad,Hyderabad.

Take notice that an Appeal from the Judgment and Decree of passed by the Court of Junior Civil Judge, Mahaboobnagar dt.03-11-2022 in O.S.No.204/2000 Ha sben presented by the Appellants and registered as A.S.No.12/2023 and that the 26th day of September,2023 has been fixed by the co urt for hearing of the Appeal.

You are hereby required to appear before the Court of IV Addl.District Judge,Mahaboobnagar on 26-09-2023 at 10:30 AM in person or through an Advocate to answer all questions and to produce all the documents on which you base your defense.In default of your appearance the Appeal will be heard and determined in your absence.

//By Order of the Hon'ble Court//
T.Vijaya Bhaskara Reddy.
Advocate,
Mahaboobnagar

NOTICE TO RESPONDENT OF THE DAY FIXED FOR HEARING OF THE APPEAL.

IN THE COURT OF THE IV Addl.DISTRICT JUDGE AT MAHABOOBNAGAR.
A.S.No.13 of 2023

Between:
Varala Venkatesh (died)Per L.Rs., Varala Srinivas and another.
....Appellants.
And
Smt.Pathangi Savithri Bai and others.
.....Respondents

Appeal from the Judgment and Decree passed by the Court of Junior Civill Judge,Mahaboonagar dt.03-11-2022 in O.S.No.186/2000.

To
Pathangi Savithri Bai w/o P.KishanRao aged 62 years,o/c house-hold,r/o H.No. 7-1-77/1/A,New Prem Nagar,Mahaboobnagar.

Take notice that an Appeal from the Judgment and Decree of passed by the Court of Junior Civil Judge, Mahaboobnagar dt. 03-11-2022 in O.S.No.186/2000 Ha sben presented by the Appellants and registered as A.S.No.13/2023 and that the 26th day of September,2023 has been fixe d by the co urt for hearing of the Appeal.

You are hereby required to appear beforethe Court of IV Addl.District Judge, Mahaboobnagar on 26-09-2023 at 10:30 AM in person or through an Advocate to answer all questions and to produce all the documents on which you base your defense.In default of your appearance the Appeal will be heard and determined in your absence.

//By Order of the Hon'ble Court//
T.Vijaya Bhaskara Reddy.
Advocate,
Mahaboobnagar

విద్యార్థులు చదువు, కరాటీలో రాణించాలి : రవీందర్ రెడ్డి



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలు కరాటే పోటీలలో రాణించాలని స్లేట్ గ్రామర్ కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి అన్నారు. మిడ్జిల్ మండల కేంద్రంలోని స్లేట్ గ్రామర్ విద్యార్థులు జడ్చర్లలో జరిగిన నేషనల్ లెవెల్ కరాటే పోటీలలో గోల్డ్ మోడల్ అండ్ సిల్వర్ మేడాల్సిన సాధించిన విద్యార్థులకు పాఠశాల యజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి కూడా క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకుంటే భవిష్యత్తులో స్థిరపడతారని తెలిపారు. అధ్యాపకులు చెప్పిన పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా వినాలని అధ్యాపకులు కూడా విద్యార్థుల్లోని నైపుణ్యత గుర్తించి అర్థమయ్యే రీతిలో ఇంగ్లీషులో బోధించాలని సూచించారు. కరాటి పోటీలలో గోల్డ్ మెడల్ సంపాదించుకున్న విద్యార్థులు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలువాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణరావు కరాటే మాస్టర్ మల్లేష్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి పది ఫిర్యాదులు

వనపర్తి రూరల్ : సోమవారం నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పది ఫిర్యాదులు అందాయని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజ తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణికి 2 భార్యాభర్తలకు సంబంధించినవి, 5 భూతగాథ ఫిర్యాదులు 3 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు.

జిల్లా జడ్జీని కలిసిన ఎస్పీ..

జిల్లా ప్రధాన న్యాయమూర్తి గా పనిచేస్తున్న ఎం ఆర్ సునీత ను సోమవారం జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి జిల్లా కోర్టు వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా స్థితిగతులపై న్యాయస్థానం వద్ద పెండింగ్లో ఉన్న కేసులపై జిల్లా ప్రధాన న్యాయమూర్తితో చర్చించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జానకి, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి కోర్టు లైసెన్ అధికారి సత్యం ఉన్నారు.

బాల్య వివాహాలను అరికట్టడంలో ..
ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

వనపర్తి రూరల్ : బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని డీసీపీఓ రాంబాబు అన్నారు. పాన్గల్ మండలం చింతకుంట గ్రామం లో గ్రామీణ బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు విద్యార్థుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాలు అరికట్టేందుకు ముందస్తుగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని తద్వారా వివాహం చేసేటటువంటి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వారి వివాహాన్ని నిలుపుదల చేయడం జరుగుతుందని దీని ద్వారా కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు మనస్పర్థలు లేకుండా పూర్తి అవగాహనతో వారి యొక్క వివాహం రద్దు చేసుకోవడం ఇరు కుటుంబాలకు శ్రేయస్కారమని అన్నారు. దీనికిగాను ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శైలజ, గ్రామ సర్పంచ్ అనూష, పంచాయతీ కార్యదర్శి రాధా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ ,ఆర్డీఎస్ సంస్థ సభ్యులు రాజు, రేణుక ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

దుస్తుల అందజేత

రేవల్లి : గోపాల్ పేట్ మండలం బుద్దారం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో సోమవారం బాల బాలికలకు ఏదుట్ల రాఘవేంద్ర రావు (20) జతల " క్రీడ దుస్తులను " విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి ఇదే స్కూల్లో పూర్వ విద్యార్థి రాఘవేంద్ర రావు మాట్లాడుతూ ఇంకా ముందుముందు పాఠశాలకు మరింత సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. రాఘవేంద్రరావు చేసిన మంచిపనికి ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ, ఎంపీటీసీ శ్రీదేవి, విష్ణు " ఉపాధ్యాయులు " శాం తన్న, జ్యోతి, మధుసూదన్, శాంతా బాయి, హైమావతి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలను
బలోపేతం చేయాలి : ఏపీఎం

మదనాపురం : గ్రామాల్లోని మహిళా సంఘాలను బలోపేతం చేయాలని ఏపీఎం కృష్ణవేణి అన్నారు. సోమవారం మదనాపురం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లించి సహకరించాలన్నారు.అందుకు బుక్ కీపర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాలని పేర్కొన్నారు. మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాల ఎంపిక విషయంలో కొంతసేపు గందరగోళం చోటు చేసుకుంది. వచ్చే నెలకు వాయిదా వేస్తూ సమావేశాన్ని ముగించారు.కార్యక్రమంలో సీసీలు విజయలక్ష్మి, దయా నంద్, ప్రవళిక, బుక్ కీపర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు క్రమబద్ధీకరించేదాకా పోరాటం

- రాస్తారోకోలో నేతల ఉద్ఘాటన


వనపర్తి : రెండవ ఏఎన్ఎంల ఉద్యోగాలను క్రమబద్ధీకరించే దాకా పోరాటం ఆగదని ఏఐటీయూసీ, ఏఎన్ఎంల సంఘాల నేతలు ఉద్ఘాటించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం సమ్మె శిబిరం నుంచి కొత్త బస్టాండ్ వరకు రెండవ ఏఎన్ఎంలు ర్యాలీగా వెళ్లి అక్కడ రోడ్డుపై బైఠాయించి దాదాపు గంటసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మమ్మ మాట్లాడారు. 13రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవటం దారుణం అన్నారు. రెండవ ఏఎన్ఎంల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, కొత్తగా ఏఎన్ఎంల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంతో శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. గురుకుల, జూనియర్ కళాశాలలు తదితర శాఖలో కాంట్రాక్ట్ సోర్సింగ్ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి, 16 ఏళ్లగా వైద్య సేవలు అందిస్తున్న తమను పరీక్షలు రాస్తేనే క్రమబద్ధీ కరిస్తామనటం అన్యాయమన్నారు. శాఖకో విధానం ఏంటని ప్రశ్నించారు. రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించింది. ప్రజల రాకపోకల తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని శాంతింప చేయటంతో రాస్తారోకో విరమించారు. సీపీఐపట్టణ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం నాయకులు కృష్ణవేణి, లక్ష్మమ్మ స్వాతి, నిర్మల, జయంతి, వసంత, రమ, అరుణ, శివ నీల, పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థపై బీఆర్ఎస్ కి వివక్ష

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ గౌడ్

మదనాపురం : విద్యావ్యవస్థపై బీఆర్ఎస్ ప్రభుత్వానికి వివక్ష ఉందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలో సోమవారం యూత్ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన నిరాహార దీక్షకు హాజరై నిమ్మరసంతో దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభిషేకాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు ఎంఎల్ఏను ఎందుకు నిలదీయడం లేదన్నారు. ఏదో అరకొరగా పథకాలను చూపిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఏ ఆల అసలైన నిరుపేదలకు పథకాలను కట్టబెట్టాలని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ వస్తేనే అభివృద్ధి సాధ్యమని సూచించారు. కొత్తకోటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేంత వరకు ఎంఎల్ఏను విద్యార్థి సంఘాలు నిలదీస్తునే ఉంటాయని, అందుకు సరైన మార్గాన్ని ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్, ఫిషర్మన్ రాష్ట్ర కార్యదర్శి మహేష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు చందు గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర, మండల యూత్ అధ్యక్షులు నాయిని ప్రవీణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల అందజేత



ఆత్మకూరు : అమర చింత పట్టణంలో సోమవారం ప్రజా గాయకుడు ,తెలంగాణ ఉద్యమ కారుడు అమరచింత ముద్దుబిడ్డ కీర్తిశేషులు సాయిచంద్ కుటుంబ సభ్యులకు కోటి ఐదు లక్షల విలువగల చెక్కులు మంజూరు కాగా రూ.25 లక్షల చెక్కును సాయిచంద్ తండ్రి వెంకట్రా ములకు , సోదరికి 25 లక్షల చెక్కులను తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అందజేశారు. అంతకుముందు సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పిం చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ ముది రాజ్ ,పట్టణ అధ్యక్షులు నరసింహులు గౌడు , మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగ భూషణం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

వనపర్తిరూరల్ : అర్హులైన పేదలకే దళిత బంధు ఇవ్వాలని సోమవారం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ ను కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ నాగనమోని చెన్న రాములు మాట్లాడారు. జిల్లా అధికారులపై మంత్రి పెత్తనం మానుకోవాలని అన్నారు. ఇకనుంచి అయినా అర్హులైనటువంటి పేద దళితులకు దళిత బంధు అందించాలని లేదంటే వేలాది మందితో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఆర్గనై జింగ్ కార్యదర్శి గడ్డం మహేష్, కొల్లాపూర్ కోశాధి కారి కేశపాక వెంకటేష్ ,డీవీఎఫ్ జిల్లా కోకన్వీనర్ సుభాష్ చంద్ర మండల అధ్యక్షులు దండురాజు పానుగంటి నితీష్ చింతకుంట మహేష్ పెద్దగూడెం పెబ్బేరు మండలం తిప్పాయపల్లి గ్రామాల నుంచి 50 మంది దళిత బంధు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి : సీఐటీయూ



వనపర్తి : 104 కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో 104 కాంటాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగాసీఐటీయూ జిల్లా కార్యదర్శి పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో 104 ఉద్యోగులు 2008 నుండి డీఎస్సీ ద్వారా రులాప రిజర్వేషన్, రోస్టర్ పాయింట్ పద్ధతిలో జీవో నెంబర్ 1636, మెమో నెంబరు 2 0639ల ప్రకారం పూర్తిగా ప్రభుత్వ ఆధీనం లోనే డ్రైవర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, సెక్యూరిటీ గార్డులు ,వివిధ కేటగిరీల కార్మికులను ప్రభుత్వం నియమించడం జరిగిందన్నారు. అనంతరం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు ప్రదీప్ మాట్లాడారు.సమాన పనికి సమాన వేతనం వచ్చేవరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, యూనియన్ నాయకులు మనెమ్మ ,ప్రశాంతి, జ్యోతి ,శ్రీను, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం : కలెక్టర్





నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు వనపర్తి జిల్లాలో యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పై సమీక్ష నిర్వహించారు. తెలంగాణకు హరిత హారం, ఆసరా పింఛన్ బీ సీ. సంక్షేమ పథకం, మైనార్టీ సంక్షేమ పథకం, గృహలక్ష్మి, దళిత బంధు, సంక్షేమశాఖ ద్వారా హౌజ్ సైట్ పట్టాలు, జీఓ నెంబర్ 59, 84 అమలు, కారుణ్య నియామకాలు వంటి సంక్షేమ పథకాలు జిల్లాల వారీగా అమలు, సాధించిన లక్ష్యాల పై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పా ల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు వనపర్తి జిల్లాలో వందశాతం లక్ష్యం సాధించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. తెలంగాణకు హరిత హారంలో లక్ష్యం మేరకు మొక్కలు నాటడం జరుగుతుందని, రాష్ట్రంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని సైతం విజయవంతం చేయడం జరిగిందన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం పై మాట్లాడుతూ లక్ష్యం మేరకు గొర్రెలు సేకరించి పంపిణీని చేయడం జరుగుతుందన్నారు. బి.సి., మైనారిటీ సంక్షేమ పథకాలు జిల్లాలో లబ్ధిదారులను గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్దిదారులను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే లక్ష్యం మేరకు పరిపాలన మంజూరు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. గృహలక్ష్మి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా నమోదు చేయడం జరిగిందన్నారు. దలితబంధు పథకం విషయంలో మాట్లాడుతూ నియోజకవర్గానికి 1100 చొప్పున టార్గెట్ ఇవ్వడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల నుండి అర్హులైన వారి జాబితా రూపొందించుకోవడం జరిగిందని తెలిపారు. గ్రౌండింగ్ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో కారుణ్య నియామకాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నోటరీ చేసుకొని రిజిస్ట్రేషన్ కానీ ప్లాట్ లకు క్రమబద్ధీకరించెందుకు ఇప్పటికే జిల్లాలో ప్రచారం నిర్వహించి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ యస్. తిరుపతిరావు, డీ.ఎఫ్. ఒ నవీన్ రెడ్డి, డీ.ఆర్.డీ.ఓ నర్సింహులు, ఆర్డీవో పద్మావతి, బీ.సీ. సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, ఈ.డీ. ఎస్సీ కార్పొరేషన్ అధికారి పాల్గొన్నారు.

సమస్యలను ప్రధాన కర్తవ్యంగా భావించాలి..

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జిల్లా అధికారులు ప్రధాన కర్తవ్యంగా భావించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో ప్రజల నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజలలో అత్యంత నమ్మకం ఉన్న కార్యాలయాలలో సమీకృత జిల్లా కార్యాలయం సముదాయం ఒకటి కాబట్టి అయా శాఖకు సంబంధించిన అధికారికి ప్రజలు తమ దరఖాస్తులు వచ్చినప్పుడు వాటిని పరిశీలించి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రతి అధికారి పై ఉందని సూచించారు. ప్రతి అర్జీని వారంలోపు సరైన విచారణ జరిపి అర్జీదారులకు ఎండార్స్మెంట్ జారీ చేయాలని ఆదేశించారు. సోమవారం మొత్తం 58 అర్జీలు వచ్చాయి. ఓటరు నమోదు పై వివరిస్తూ ఇంటర్, డిగ్రీ కళాశాలలో 18 సంవత్సరాలు కలిగిన ప్రతి విద్యార్థి నీ విద్యార్థులకు ఓటు పై అవగాహన కల్పించి ఓటరుగా నమోదు చేసుకునేటట్లు బాధ్యత తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ నోడల్ అధికారిని ఆదేశించారు. విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డినీ కలెక్టర్ సన్మానించారు. కలెక్టరేట్ నాయబ్ తహసీల్దార్ భక్షి శ్రీకాంత్ రావు, వారి కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ తరపున శాశ్వత సభ్యత్వం పొందినందుకు కలెక్టర్ సన్మానించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జిల్లా అధికారులు ప్రధాన కర్తవ్యంగా భావించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్. తిరుపతి రావు, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు సీపీఓ జె. వెంకటరమణ, డీఆర్ డీఓ నర్సింలు, డీహెచ్ఎస్ఓ కే. సురేష్, డీపీఓ సురేష్ కుమార్, డీఎస్ సీడీసీఓ ఏ. నుషిత, డీఎమ్‌హెచ్ఓ డాక్టర్ రవిశంకర్ , డీ డబ్ల్యూ ఓ రామ్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జీ.విక్రమ్ సింహారెడ్డి పాల్గొన్నారు.

వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి..

సెప్టెంబర్ 1న హైదరాబాదులో జరిగే స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లా నుంచి ప్రజా ప్రతినిధులను తీసుకువెళ్లి తీసుకొచ్చే బాధ్యతలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఈ విషయంపై సమీక్ష చేశారు. స్వతంత్ర భారత అమృతోత్సవాల ముగింపు వేడుకలు సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో జరుగుతున్నందున అట్టి ముగింపు వేడుకలకు జిల్లా నుండి శాసనసభ్యులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లను హైదరాబాద్ కు తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరికి ఆహ్వాన పత్రము కలెక్టరేట్ నుండి పంపించడం జరుగుతుందని ప్రజాప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్సులు ఏర్పాటు చేసి తగిన సౌకర్యాలతో తీసుకువెళ్లి క్షేమంగా తీసుకురావాల్సిన బాధ్యత డిఆర్డిఓకు అప్పగించారు. హరితహారం లో ఇప్పటివరకు ఇచ్చిన లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేసినందుకు అభినందించారు. అదనంగా మరో 10 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదరపు కలెక్టర్ ఎస్ తిరుపతి రావు, డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి, పి డి ఆర్ డి ఏ నరసింహులు, డిపిఓ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల త్యాగాలను మరువలేం

- సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ. జబ్బార్



వనపర్తి : బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల ప్రాణ త్యాగాలను ఎన్నటికీ మరువలేమని సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ.జబ్బార్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో బషీర్బా విద్యుత్ అమరవీరుల 23వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎం.డీ.జబ్బార్ మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 23వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ చేసే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి, విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా సీపీఎం, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వేలాది మందిగా ప్రజలు తరలివచ్చి ప్రభుత్వాన్ని స్తంభింపజేశారని గుర్తు చేశారుతంతంతంతంతంత. ఆనాటి ప్రజా ఉద్యమాన్ని అణిచివేయాలన్నా దురుద్దేశంతో అప్పటి ప్రభుత్వం చలో అసెంబ్లీ కార్యక్రమానికి వచ్చిన ప్రజలపై గుర్రాలతో దాడులు చేయించి, వాటర్ క్యాన్లను ఉపయోగించి, పోలీసులతో కాల్పులు చేసిందని అన్నారు. ఆరోజు జరిగిన పోలీస్ కాల్పుల్లో సీపీ(ఐ)ఎం కార్యకర్తలు విష్ణు వర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి అనే ముగ్గురు వ్యక్తులు అమరు లయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వ దాడుల్లో వేలాదిమంది ప్రజల గాయా ల పాలయ్యారని, ఆనాడు జరిగిన నెత్తుటి మరకల అనంతరం తర్వాత వచ్చిన ప్రభుత్వాలు రైతులకు ఉచిత విద్యుత్ అందించి, విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ చేసే ఆలోచనను విరమించుకున్నారని తెలిపారు. కానీ ప్రస్తుతం మోడీ ప్రభుత్వం కేంద్రంలో విద్యుత్ ప్రైవేటీకరణను వేగవ ంతంగా ముందుకు తీసుకు వెళుతుందని అన్నారు. ఇలాంటి ఆలోచనలు విరమించుకోవాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభు త్వం మాదిరిగానే విద్యుత్ సంస్థను ప్రైవేటీకరించే దిశగా చర్యలు కనిపి స్తున్నాయని అలాంటి ఆలోచనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకొని, ప్రజలకు ఆమోదయోగ్యమైన చర్యలను తీసుకోవాలని హితవు పలికారు. విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించిన వారిలో సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు, జిల్లా నాయకులు జీ.దేవేందర్ పరమేశ్వర చారి, బాలస్వామి, మదన్, ఎన్.రాములు, రామకృష్ణ

భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలి

- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మదన్ , నిక్సన్ - కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



వనపర్తి : భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధం మదన్, బొబ్బిలి నిక్సన్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 2022 మే డే రోజున కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అర్హులైన నిర్మాణ కార్మికులకు అందరికీ లక్ష సైకిల్ మోటార్లు ఇస్తామని హామీ ఇచ్చారని, నేటికీ అమలుకు నోచుకోవడం లేదని అతి గతి లేదని ఆరోపిస్తూ సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లాలోని భవన కార్మికులు మర్రికుంట నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా లేబర్ అధికారిఏ ఎల్ ఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నమోదు కొరకు వేలిముద్ర పద్ధతిని ఎత్తివేయాలని, ఐరిస్ పద్ధతిని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్డు ఉన్న కార్మికునికి సొంత ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న డీసీఎల్ పోస్టులను భర్తీ చేయాలని, లేబర్ కార్యాలయంలో పైరవీ కారుల వ్యవస్థను అరికట్టాలని అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే పరిష్కరించి నిధులను విడుదల చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు భవన నిర్మాణ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకటయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శి రాబర్ట్ ,బాలస్వామి , బాలరాజు , మన్యం , దుప్పటి శ్రీను, రామచంద్రయ్య గౌడ్ , ఆశన్న వెంకటయ్య , కురుమన్న , గొల్ల రాములు , నందిమల్ల రాములు , రామస్వామి , ఈశ్వర్ , బాలయ్య ,గోవిందు , రమేష్ ,పరమేష్ , బలరాం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ



వనపర్తి రూరల్ : జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పెద్దమందడి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రికార్డులను ఆమె పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్సై హరిప్రసాద్ ఎస్పీ కి వివరించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధుల పట్ల అంకిత భవంతో ఉండాలని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని అన్నారు. స్టేషన్ పరిధిలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని, పెట్టినటువంటి కేసులపై కోర్టు ద్వారా పర్మిషన్ పొందిన తర్వాత చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు.అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని నకిలీ విత్తనాలపై గట్టి నిగా ఉంచాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహిం చాలన్నారు. నేరాలను కట్టడి చేయడానికి సీసీటీవీ, కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య ప్రచాలని, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహిం చాలని రాత్రి సమయంలో పెట్రోలింగ్ అధికా రులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ పై గ్రామాల్లోని ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ,యువ కులకు పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు ఏ సమాచార మైనా డయల్ 100 ద్వారా తెలుపవచ్చునని పేర్కొన్నారు.

కాంగ్రెస్ లోకి.. సీతా దయాకర్

ఆత్మకూరు : అమర చింత, ఆత్మకూరు మండలాలైన మక్తల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే పోటీలో నిలబడేందుకు సిద్ధమైనట్లు అలాగే కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు, అభిమానుల కోరిక మేరకు త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ పేర్కొన్నారు. దేవరకద్ర ,మక్తల్ నియోజకవర్గాలు చెవులు, కళ్లు ,లాంటివిగా పేర్కొన్నారు. ఆదివారం చిన్నచింతకుంట మండల పరకాపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కార్యకర్తలు అభిప్రాయాలను సేకరించారు, ఎక్కువ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరేందుకు కోరడంతో కాంగ్రెస్ పార్టీలో త్వరలో చేరుతున్నట్లు పేర్కొన్నారు . 2009లో దేవరకద్ర నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ స్వర్ణసుధాకర్ పై గెలుపొందారు. ఆమె భర్త దయాకర్ రెడ్డి 2009లో మక్తల్ నియోజకవర్గ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలవడం జరిగింది. నియోజకవర్గంలో అప్పుడు మహాకూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నుంచి టికెట్ ఆశించిన రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి : యూఎస్‌పీసీ

వనపర్తి : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 22 వేల ఉపాధ్యాయ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ ప్రకటించాలని యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం సాయంత్రం వనపర్తి పట్టణంలో టీఎన్ జీవో భవనంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు కే .జంగయ్య, యోసేపు, యాదగిరి, నారాయణమ్మ మాట్లాడుతూ సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ మహాధర్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పాఠశాలలో స్కావెంజర్ నియమించాలని కోరారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ జిల్లా నాయకులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డీ.కృష్ణయ్య, బీ. శ్రీనివాసులు, కొంకల వెంకటనారాయణ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్, డీటీఎఫ్, టీపీటీఎఫ్, బీటీఏ సంఘాల నాయకులు బీ వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్ తిమ్మప్ప నరేందర్, ఐ. నారాయణ,ఎ. స్వామి, అరుణ, బక్కన్న,లక్ష్మన్ నాయక్ ,పరమేష్, మురళి, వెంకటేష్ , అయోధ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

సురేందర్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

రేవల్లి : మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన " నాగం సురేందర్ రెడ్డి " తెలంగాణ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ టెక్నికల్ కమిటీ సభ్యుడిగా నియమించిన సందర్భంగా, ఆయనను కలిసిన బీఆర్ఎస్ నాయకులు పూలమాలతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ప్రతాప్ రెడ్డి తో పాటు ఎంపీటీసీ శ్రీశైలం , దొడ్డి మల్లేష్, కె రాములు, బింగి మల్లేష్ పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు రాజు

మదనాపురం : వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాజు అన్నారు. సోమవారం కొత్తకోట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాల్ రెడ్డికి వినతిపత్రం అందించి మాట్లాడారు. రెక్కల కష్టమే జీవనాధారంగా కొనసాగుతున్నా వారికి కనీస వేతనం అమలు చేయాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని వెల్లడించారు. ఉపాధి హామీ చట్టంలో ప్రభుత్వం నిర్ణయించిన రూ. 272 కూలి రావడం లేదని, రోజు కూలి రూ.600 చెల్లించి సంవత్సరానికి 200 రోజుల పాటు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు మాసన్న, నరేష్ గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన తెలుగు బుర్ది లక్ష్మయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద గాయత్రి శ్రీనివాసులు ముదిరాజ్ బాధిత కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. దహన సంస్కారాలు నిమిత్తం ఐదువేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనకు కుటుంబ సభ్యులు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
మంగళవారం 29 ఆగస్టు 2023

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ – మహబూబ్‌నగర్ డెస్క్

.విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో రైతాంగ ప్రజా పోరాటాలను నిర్వహిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు విద్యుత్ పోరాట అమరవీరుల 23వ వర్ధంతిని జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, సబ్సిడీలను మొత్తాన్ని ఎత్తివేసిందన్నారు. ఉచిత విద్యుత్ అని చెబుతూ కరెంటు కోతలు నిర్వహిస్తున్నదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం మద్దతు పలికిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇంటి స్థలాలు, మూడు లక్షల రూపాయలు, బీసీలకు లక్ష రూపాయలు వంటి పథకాలను కొంతమందికి మాత్రమే ఇచ్చి పేద ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. దళిత బంధు వంటి కార్యక్రమం లీడర్ల కమిషన్లుగా మారయన్నారు రాష్ట్ర ప్రభుత్వం అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామన్నారు ఈ కార్యక్రమంలోసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ ,కే గీత ,జిల్లా కమిటీ సభ్యుల అశోక్, కాశన్న, తారా సింగ్ శ్రీనివాస్, రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



సొంత గూటికి 'అభిలాష్ రావు '

- కాంగ్రెస్‌కు రాజీనామా
- అయోమయంలో కార్యకర్తలు



నవ తెలంగాణ– మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కొల్లాపూర్ నియోజక వర్గంలో తన కంటు ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన యువ నాయకుడు రంగినేని అభిలాష్ రావు 2021 అక్టోబర్ లో అధికార టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరిన విషయం అందరికీ తెలిసిందే.నియోజక వర్గంలో దీన స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో తన కంటు ప్రత్యేకత ఏర్పాటు చేసుకున్నారు. కార్యకర్తలను తన వైపు తిప్పుకుంటూ పార్టీలో పాత,కొత్త నాయకులతో కలిసి నియోజక వర్గ కాంగ్రెస్ లో నూతన ఉత్సాహాన్ని నింపిన ఘనత ఆయన కే దక్కుందనడంలో సందేహం లేదు.ఆనతి కాలంలోనే కాంగ్రెస్ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి ప్రతిభను గుర్తించి కాంగ్రెస్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదా కల్పించింది.నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున అనేక కార్యక్రమలను నిర్వహిస్తూ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతానికి కృషి చేస్తూన్న ఆయన ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నియోజక వర్గ సీనియర్ నాయకులు జూపల్లి కృష్ణ రావును మొదట్లో పార్టీలోకి ఆహ్వానించారు. ఇంత వేసిన జూపల్లి సహకరించ లేదని ఇప్పుడుతిరుగు బాటు జెండా ఎగురవేశాలు. శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు.గతంలో టీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పని చేసిన అభిలాష్ రావు మళ్ళీ అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇంకొన్ని రోజులు అధికార ప్రకటన కోసం వేసివుండల్సిందన్న కార్యకర్తల ఊహాగానాలకు తెరపడింది

ఫలించని చర్చలు: నియోజక వర్గంలో గత మంగళవారం ఆత్మీయ సమ్మేళనంతో తిరుగు బాటు జెండా ఎత్తిన అభిలాష్ రావును బుజ్జగించే ప్రయత్నంలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సీనియర్ నాయకులు జిల్లెల్ల చిన్నారెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పలు చర్చలు జరిపిన ఫలించలేదు. నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీకి భారీ నష్టనే కలిగిస్తుందని పలువురు రాజకీయ నాయకులు విశ్లేషిస్తున్నారు.

డ్రమ్ సీడర్ పద్ధతితో అధిక దిగుబడి

వంగూరు : డ్రమ్ సీడర్ పద్ధతిలో అధిక దిగుబడి పొందవచ్చని శాస్త్రవేత్తలు స్టీఫన్ బ్రౌన్ స్పోన్, డంపుల్ కదర్ అన్నారు. సోమవారం వంగూరు మండలంలోని ఉప్పలపాడు రంగాపూర్ గ్రామాలలో వేసిన రైతుల వరి పొలాలను సందర్శించి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రమ్ సీడర్ హైలెట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి నాట్లు వేయడంతో చీడపురుగులు కలుపు మొక్కలు తక్కువగా అధిక దిగుబడి పొందవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అసోసియేషన్ దామోదర్ వ్యవసాయ జిల్లా అధికారి నరేష్, మండల వ్యవసాయ అధికారిని అనుజారాజ్, ఏఈఓలు హరిణి, రేణుక, రైతులు మున్నీర్, పాషా, బాలస్వామి, మధు గౌడ్, రాములు ఉన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

మహబూబ్‌నగర్ డెస్క్ : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటూ శాస్త్ర సాంకేతిక రంగాలపై అభిరుచి కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి సబిత తెలిపారు. తాడూరు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ సబిత మాట్లాడుతూ.... విద్యార్థులు చట్టాలతో పాటు తమ బాధ్యతలు, విధుల గురించి తెలుసుకుని దేశం భవిష్యత్ కోసం పాటు పడ్డాలన్నారు. ప్రతి విద్యార్థి పోటితత్వం పెంచుకుని అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, న్యాయవాదులు మధుసూదన రావు, బాబు పియర్స్, శ్యాం ప్రసాద్ రావు, రామచంద్రయ్య, మాధవ లక్ష్మణ్, పీపీ భవాని, ఆర్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు జర జాగ్రత్త

పదర: నాగర్ కర్నూల్ ఎస్పీ, అచ్చంపేట డీఎస్పీ ,అమ్రాబాద్ సీఐ ఉత్తర్వుల మేరకు సోమవారం జరిపిన స్పెషల్ రైడ్ లో భాగంగా అన్ని ఆటోలు జీపుల వారి యొక్క డాక్యుమెంట్ల చెక్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..ఇన్సూరెన్స్ లైసెన్స్ కొందరు సకాలంలో మైంటైన్ చేస్తున్నారు మరికొందరు ఇన్సూరెన్స్ చేయించుకోవడం లేదు లేని వారికి ఫైన్ వేయబడిందన్నారు.ఇకనుంచి పదర మండల ఆటో, జీపు ఇతర వాహనాల ఓనర్లు తక్షణమే మీ బండ్లకు ఇన్సూరెన్స్ లేదా ఫిట్నెస్ మరియు లైసెన్స్ డాక్యుమెంట్లు లేనట్లయితే వాటిని వెంటనే చేయించుకోవాలని కొరారు.

ఉత్సవంగా "మడేలయ్య స్వామి" ఉత్సవాలు

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో రజకులంతా సకుటుంబ సపరివార సమేతంగా కలిసి "మడేలయ్య స్వామి" చిత్రపటాలను అలంకరించి కొల్లాపూర్ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు తిప్పరాజుల శ్రీనివాస్, నాయకులు తిప్పరాజుల పరుశురాం, రామకృష్ణ, కేతూరి స్వామి,బెక్కెం వెంకటస్వామి, స్వామి, మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

రాఖీ పండుగకు కేజీబీవీ మహిళ ఉద్యోగస్తులకు హాలిడే మంజూరు చేయాలి

అచ్చంపేట : కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఈ నెల 31వ తేదీన రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆప్షనల్ హాలిడే ను మంజూరు చేయాలని పీఆర్ టీయూ టిఎస్ జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్ సోమవారం డీఈఓ గోవిందరాజులకు వినతి పత్రం ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

నూతన ఐల్యాండ్ రిసార్ట్ ప్రారంభం

నవతెలంగాణ – కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని సోమశిల గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఐల్యాండ్ రిసార్ట్ ను కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథి గా హాజరై ప్రత్యేక పూజ చేశారు. అనంతరం ఐల్యాండ్ రిసార్ట్‌ను ప్రారంభించారు. ఐల్యాండ్ రిసార్ట్ యజమానులు ఆంజనేయులు కి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఐల్యాండ్ రిసార్ట్ యజమానులు నందు, ఆంజనేయులు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల నాయకులు.. కార్యకర్తలు,పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్, నిర్మాణ పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ –ఉప్పునుంతల

ఎస్సీ కాలనీలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామస్తులు, యువకులు, మొగిలి అంజి, జగదీష్ అన్నారు. సోమవారం ఎస్సీ కాలనీలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఏండ్లు గడిచిన పిల్లర్ల కే పరిమితమైన ఎస్సీ కమ్యూనిటీ హాల్, ముండ్ల చెట్లు పెరిగి మరుగున పడి నిర్మాణానికి నోచుకోలేదన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్లస్థానిక పాలకులు,అధికారులు, ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు, దళితులు ఖండిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పాలకులు కళ్ళు తెరిచి నిర్మాణం చేపట్టి కమ్యూనిటీ హాలును విని యోగంలోకి తీసుకురావాలని కోరారు.కావున గ్రామ సభ నిర్వహించి అభివృద్ధి పనులపై సమస్యల పట్ల సాను కూలంగా స్పందించి గ్రామ ప్రజలకు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అంజి,జగదీష్, వార్డు మెంబర్ చెన్నయ్య, గొడుగు మహేష్, గణేష్,చంద్రయ్య పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

మహబూబ్‌నగర్ డెస్క్ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూలు ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామారావు తో కలిసి ఆయన జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 230 వినతులు స్వీకరించారు.అందులో 180 దరఖాస్తులు ధరణివి కాగా 50 దరఖాస్తులు విద్యా, పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ధరణిలో వచ్చిన 100 దరఖాస్తులను అప్పటికప్పుడే కలెక్టర్ ఆన్‌లైన్ ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణిలో వచ్చిన వాటికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించి సంబంధిత వెబ్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ పరిధిలో లేని వాటిపై ఫిర్యాదీదారులకు తగు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ సీతారామారావు ఆర్డీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ధరణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత తాసిల్దార్లతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. తహసిల్దార్లు ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్



సీతారామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింగ్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 15 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

- మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



మహబూబ్‌నగర్ డెస్క్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం మున్సిపల్ కార్మికులకు పెంచిన ఏరియర్స్ వెంటనే చెల్లించాలని నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవోకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగాసీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గత సంవత్సరం మున్సిపల్ కార్మికులకు ఏరియర్స్ పెంచగా ఇప్పటివరకు గత సంవత్సర కాలంగా చెల్లించకుండా కార్మికులతో పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. టెక్నికల్ నాన్ టెక్నికల్ అనే తేడా లేకుండా అందరికీ సమాన వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరొకవైపు కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సక్రమంగా అమలు చేయకుండా ఎవరికి ఎంత పిఎఫ్ వస్తుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. అందులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా జరిగే మేడే కార్యక్రమంలో భాగంగా ఒకటో తేదీ జరిగే మేడే జెండా కార్యక్రమానికి కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు అదేవిధంగా మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించకపోతే నిలువధిక సమ్మెకు పూనుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ ,భీముడు, వెంకటయ్య ,బాలరాజు, శేఖర్ వెంకటయ్య, కృష్ణయ్య, పరశురాములు, కురుమయ్య చంద్రయ్య, వెంకటేష్, బాలస్వామి, లక్ష్మమ్మ రాములమ్మ ,వెంకటమ్మ ,నాగలక్ష్మి, అలివేల మాసమ్మ, కవిత ,సునీత, శంకరమ్మ, పాల్గొన్నారు .

ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : డీఈఓ

మహబూబ్‌నగర్ డెస్క్ : ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మంగళవారం నుంచి జిల్లాస్థాయిలో ఉన్నతి శిక్షణపై ప్రధానో పాధ్యాయులు, ఆర్పీలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.....తొలిమెట్టు కార్యక్రమం లాగానే ఉన్నత తరగతుల విద్యార్థులకు ఉన్నతి కార్యక్రమాన్ని తరగతి వారి అభ్యసన సామర్థ్యాలు, తరగతికి సంబంధించిన సామర్థ్యాలు సాధించడానికి దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ ప్రభుత్వము ఉన్నతి కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిందని తెలిపారు. ఉన్నతి కార్యక్రమం పై ప్రధానోపాధ్యాయులకు ఇటీవలే మూడు రోజుల శిక్షణ కార్యక్రమ ఇవ్వటంలో శిక్షణలో నేర్చుకున్న అంశాలను సబ్జెక్టు ఉపాధ్యాయుల శిక్షణలో అమలుపరిచి పాఠశాలల్లో ఉపయోగించాలన్నారు. ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరూ నిర్ధారిత తరగతి సామర్థ్యాలు విద్యార్థులు చేరుకునేట్లుగా చూడాలని ఆయన తెలిపారు.బోధన పీరియడ్‌తో పాటు అభ్యాస పీరియడ్ కూడా సమయము ఇచ్చి ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపటం ద్వారా విద్యార్థులు సొంతంగా అభ్యసించేట్టు చేయాలని డిఈఓ తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు 2023 –24 విద్యా సంవత్సరం లో మంచి ఫలితాలు సాధించాలని గత విద్యా సంవత్సరము 10వ తరగతిలో మన జిల్లా ఫలితాలు మెరుగ్గాని ఉన్నాయని, ఈసారి మరింత అమలు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీలు, మోడల్ స్కూల్, యు ఆర్ ఎస్ జిల్లాలోని 281 పాఠశాలల్లో 6 నుండి 9వ తరగతి వరకు చదువుతున్న 28000 మంది విద్యార్థులకు అమలు చేసేందుకు మంగళవారం నుండి 1488 మంది సబ్జెక్టు ఉపాధ్యాయులకు శిక్షణా తరగ తులను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ షర్ఫుద్దీన్ జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, స్టాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్లు మొదలగు వారు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల చట్టాలను రక్షించుకుందాం

- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్



మహబూబ్‌నగర్ డెస్క్ : భవన నిర్మాణ కార్మికుల చట్టాలను రక్షించుకుందామని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు.రాష్ట్రవ్యాప్త పిలుపులో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలన్నారు. 1996 నిర్మాణ కార్మికుల సమగ్ర చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను పునరుద్దరి ంచాలన్నారు. గత మేడే సందర్భంగా ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన మోటార్ సైకిళ్ళు స్కూటీలు ఇవ్వాలని చేస్తున్న ఈ కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను దారి మళ్ళించొద్దని రాష్ట్ర అడ్వైజరీ బోర్డును కార్మిక సంఘాల నాయకులతో నియమించాలన్నారు. నిర్మాణరంగంలో వాడే ముడి సరుకుల ధరలు మరియు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. దళారీ వ్యవస్థను అరికట్టాలని, అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కొరారు. పెండింగ్ క్లైమ్స్ వెంటనే విడుదల చేయాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు బోర్డు ద్వారా నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అంగవైకల్యం చెందిన కార్మికులకు 10,000 పెన్షన్ ఇవ్వాలని కార్డు ఉన్న కార్మికుడికి సొంత ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు కోశాధికారి అశోక్ భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నాగేష్ ,శ్రీనివాస్, రాములు ,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమ బాంధవుడు కేసీఆర్ : ఎమ్మెల్యే



తెలకపల్లి :పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల బాంధవుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల రైతుల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి అని నాగర్ కర్నూలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం 3వరోజు పాదయాత్రలో భాగంగా మండల పరిధిలోని వట్టిపల్లి తండా, వట్టిపల్లి, పెద్దూరు పెద్దపల్లి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించిన వారు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభివృద్ధికి ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రైతులకు చేయనటువంటి అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం అందించిందన్నారు. రైతుల అభివృద్ధి కోసం నూతన వ్యవసాయ పద్ధతుల పంటల మార్పిడి కోసం 5 వేల జనాభాకు 30 లక్షల రూపాయల వ్యయంతో రైతు వేదికలను ఏర్పాటు చేశారన్నారు. , రైతుల పేద ప్రజలకు మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బై కాని శ్రీనివాస్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, ఎంపీపీ కొమ్ము మధు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షులు జి మాధవరెడ్డి, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఆట మొదలైంది

- వ్యాఖ్యలనుఉపసంహరించుకోకపోతే సంగతి తెలుస్తాం
- ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం
- నాగర్ కర్నూల్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి



నవ తెలంగాణ–
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి బొప్పాల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోకపోతే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి హెచ్చరించారు సోమవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ మరియు తెలకపల్లి ఎస్ఐకి ఫిర్యాదు చేశారు అనంతరం ఆయన జిల్లా కేంద్రంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గ్రామంలో మాట్లాడుతూ మాజీ మంత్రి నాగం జనార్దన్ పై విమర్శలు చేయడంతో అక్కడ ఉన్న గ్రామస్తులు అభివృద్ధి అంతా నాగం జనార్దన్ రెడ్డి హయాంలోనే జరిగిందని ఆయనను నిలదీయడంతో అసహనంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కాల్చిపాడేస్తామంటూ పేర్కొనడం జరిగిందని అభివృద్ధి సంక్షేమాన్ని గురించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అంటగా ఉంటామని హామీ ఇచ్చారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని రాకొండ గ్రామంలో కూడా సర్పంచు ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు అహంకారాన్ని ప్రజలకు సేవ చేయాలని సూచించారు సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి మాట్లాడుతూ అసహనంతో అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని శాసనసభ్యులుగా హుందాగా ఉండవలసిన ఆయన ఓటమి భయంతో ప్రజలపై మండిపడుతున్నారని ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలపై జులూం ప్రదర్శించడం సరికాదని ఆయన వ్యాపారవేత్త తప్ప రాజకీయాలకు పనికిరాడు అని అన్నారు. మాఫియా సొమ్ముతో పబ్బం గడుపుకుంటూ కనీస మర్యాదను పాటించకుండా బాధ్యతలను విస్మరిస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని ఇలాంటి చర్యలను మానుకోవాలని సూచించారు. సంఘటనపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని వెంటనే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు సమావేశంలో నాయకులు లక్ష్మయ్య బాలా గౌడ్ కోటయ్య పాండు లు మాట్లాడుతూ వెంటనే చిల్లర రాజకీయాలను మానుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 9 సంవత్సరాల పాలనలో దోపిడీ తప్ప అభివృద్ధి ఏమాత్రం జరగలేదని విమర్శించారు రాబోయే ఎన్నికలలో ఆయనను వ్యాపారానికే పరిమితం చేస్తూ నియోజకవర్గం నుండి తరిమికొడతామని హెచ్చరించారు. రాబోయే రోజులలో అన్ని గ్రామాలలో ఆయనను బహిష్కరించడం ఖాయమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు వెంటనే ఆయనపై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో నాయకులు నారాయణ గౌడ్ సుల్తాన్ భీముడు మిద్దె రాములు, బంగారి పర్వతాలు సత్యం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి



అచ్చంపేట : పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను డీఈఓ గోవిందరాజులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలల్లో కొనసాగుతున్న మన ఊరు–మన బడి పనులను పరిశీలించి పనులలో వేగం పెంచాలని ఆదేశించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల గదిలో వారితో వివిధ అంశాలపై చర్చించారు. విద్యార్థులలో ఇంగ్లీషు, గణిత భాష నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. విద్యార్థులంతా కూడా ఇంగ్లీషు భాష పరిజ్ఞానంలో బాగా ముందుండాలని ఆయన సూచించారు. బాగా చదివిన విద్యార్థులను ఆయన ఎంతో ప్రోత్సహించారు.ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పాఠ్య ప్రణాళికలు అమలు చేసి బోధన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ–తిమ్మాజీపేట



మండలంలోని అమ్మపల్లి గ్రామంలో సోమవారం గ్రామస్తులు ఘనంగా బోనాల పండుగను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులు మొలకల బుట్లతో ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ ఉపసర్పంచ్ శ్రీశైలం యాదవ్ మాజీ ఎంపిటిసి శారద గ్రామస్తులు వెంకట్రెడ్డి బాలరాజ్ బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుందజేత

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండలం, కుడికిల్ల గ్రామానికి చెందిన బోయ నరసయ్య, బాలస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నారు.కొల్లాపూర్ జెడ్పిటిసి జూపల్లి భాగ్యమ్మ రఘుపతి రావు. వైద్య సేవల ఖర్చుల నిమిత్తం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, వార్డు మెంబర్లు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ పై అవగాహన

నవతెలంగాణ – వంగూరు

వంగూరు మండల కేంద్రానికి సంబంధించిన గురుకుల పాఠశాలలో సోమవారం ఆయుష్ మాన్ భారత్ ఆరోగ్య శ్రీ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మిత్ర కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్య పట్ల ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

నవతెలంగాణ – తిమ్మాజీపేట

మండలంలోని లోట్లోని తాండ ప్రాథమిక పాఠశాల ఎస్ జిటి ఉపాధ్యాయుడు సాయి రెడ్డిపై జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ గోవిందరాజులు సస్పెన్షన్ వేటు వేశారు. లోట్లోని తండా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సాయి రెడ్డి ఇటీవల పాఠశాలకు చెందిన బయోమెట్రిక్ అటెండెన్స్ యంత్రాన్ని దుర్వినియోగపర్చి ఘటన ఆధారంగా పాఠశాల విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడిపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఉపాధ్యాయుడిని విధుల నుండి సస్పెన్షన్ చేసినట్లు డిఈఓ గోవిందరాజులు తెలిపారు. తిమ్మాజీపేట మండల విద్యాధికారి ద్వారా సంబంధిత పాఠశాల ఉపాధ్యాయుడికి సస్పెన్షన్ ఉత్తర్వులను అందజేయుటకు ఆర్డర్ కాపీని పంపించినట్లు డీఈఓ గోవిందరాజులు తెలిపారు.

తహసీల్దార్ భవనానికి భూమి పూజ



పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం పక్కన మంగళవారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పిల్లిగుంట్ల నాగరాజులు నూతన తహసీల్దార్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భవన నిర్మాణం కోసం కోటి 75 లక్షల ఎమ్మెల్యే వీరం హర్షవర్ధన్ రెడ్డి మంజూరు చేయించి శిలాఫలకానీ వేశారని, త్వరలోనే నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణం పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. ఎన్నో ఏండ్లుగా గ్రామ ప్రజలు ప్రయత్నిస్తున్నారని చివరకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి శ్రద్ధ తీసుకొని ఇక్కడ నిర్మాణం చేపట్టినందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీ పి.నాగరాజు ఎంపీటీసీ రేణుక, నాగరాజు,మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ ,మాజీ జెడ్పీటీసీ సింగారం వెంకటయ్య, లక్ష్మణ శెట్టి ,తైలి బాలస్వామి,తగిలి వెంకట్ స్వామి, సోమిశెట్టి రాజశేఖర్, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి

నవతెలంగాణ – తెలకపల్లి :

ఉపాధ్యాయుల యొక్క సమస్యల సాధన పట్ల ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పి ఆర్ టీయూ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం తెలకపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , రాకొండ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మరియు ప్రాథమికోన్నత పాఠశాల, తెల్కపల్లి లోని బీసీ గురుకుల పాఠశాలలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సభావట్ బిచ్యా నాయక్, శివ ప్రసాద్ , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భోగరాజు చంద్రశేఖర్, సాజిద్, సంఘం సభ్యులు రాములు ,నాయకులు గ్రామస్తులు ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గద్వాల
4
మంగళవారం 29 ఆగస్టు 2023

ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలి : అదనపు ఎస్పీ



జోగులాంబ గద్వాల : పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించాలని జిల్లా అదనపు ఎస్పీ ఎన్. రవి పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు.వచ్చిన 08 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆర్థిక మోసాలు పై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

ఓటరు జాబితాలో నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

ఊట్కూర్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేసి ఓటరు జాబితా రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయా ంక్ మిత్తల్ అన్నారు. సోమవారం మండలంలోని బిజ్వార్, పెద్ద జట్రం గ్రామాల్లో బీఎల్వోలు ఇంటింటి సర్వే నిర్వహిస్తుండగా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే మండలకేంద్రంలో బీఎల్ఓలు నమోదు చేసిన ఓటరు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు బీఎల్వోలు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

వాల్మీకి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

గట్టు : మండలంలోని గంగీమాన్‌దొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి ఆలయ నిర్మాణానికి సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు సోమవారం భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ, కిష్టప్ప, రాము, వెంకటన్న, ఉప సర్పంచ్ హనుమంతు, నర్సింలు, తిమ్మప్ప, కృష్ణ, కర్రెప్ప, సామేలు, రాజగోపాలు, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జెండావిష్కరణ

గట్టు : మండలంలోని బోయలగూడెం, చమన్‌ఖాన్‌దొడ్డి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా విష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరవాయి కృష్ణా రెడ్డి, గట్టు కృష్ణమూర్తి ,ఎస్ కృష్ణ , లత్తి పురం వెంకట రామిరెడ్డి , శ్రీనాథ్ రెడ్డి , జైపాల్ రెడ్డి , ఇమ్మానుయేల్ , శేఖర్ గౌడ్ , ప్రకాష్ గౌడ్, రమేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి

క్రిష్టా : కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కుస్సీ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా నూతన ప్రచార రథాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ వివరించాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, రాజప్ప గౌడ, పల్లె సురేష్, శివరాజప్ప సౌకార, సిద్ధప్ప మాస్టర్, శివ కుమార్, శరణ, మాణిక్య, మక్తల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు

ఊట్కూర్ : ఊట్కూర్‌లో ఎంపీడీవోగా పనిచేస్తున్న కాళప్ప ఈవో పీఆర్డీగా పనిచేస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోల సమావేశం నిర్వహించారు. మండలానికి ప్రజలకు ఎంపీడీవోగా చేసిన సేవలను ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్ , మండలంలోని ప్రజాప్రతినిధులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి చదివే బాలికలకు మక్తల్ బీఆర్ఎస్ నేత వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి చేతుల మీదుగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్నాథ్ రెడ్డికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాలే పటేల్ రవీందర్ రెడ్డి , డాక్టర్ మక్బుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

ధరూర్ : సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన లక్ష 25వేల ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సోమవారం హైదరాబాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామానికి చెందిన ఆంజనేయులుకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన లక్ష 25వేల ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.

జీపీగా ఏర్పాటు చేయాలని వినతి

అయిజ : మండలంలోని ఏక్లాపురం గ్రామ అమ్లెట్ విలేజ్ అయినా దేవబండ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు కోసం మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాతంతంతంతంతంతముడు ఆధ్వర్యంలో దేవబండ గ్రామ ఉప సర్పంచ్ జయన్న, గ్రామ వాసులు కలిసి ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పరమేష్ గౌడ్,శ్రీ రాము, వీరేష్, బండ మింద వెంకటేష్,వెంకట్, ఆర్ నర్సింలు, , ఈ నర్సింలు గౌడ్,వెంకటేష్ రెడ్డి, బండ మింద వెంకట రాములు, వెంకటేష్, వెంకటేశ్వర్, వెంకట్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్లాసులు పంపిణీ

అలంపూర్ : మండలంలోని ఉట్కూరు గ్రామ ప్రాథమిక పాఠశాల నందు సోమవారం ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు తన తండ్రి శాంతా రెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు 65 గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితం ఇదే పాఠశాలలో చదువుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వెంకటేష్, అంగన్వాడి టీచర్ అరంజ్యోతి, మధ్యాహ్న భోజన వర్కర్లు లక్ష్మీదేవమ్మ, పార్వతమ్మ, ఆయా చంద్రమ్మ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో భాగస్వాములు కావాలి

- ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బల్గెర యేసన్న

గట్టు : ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బల్గెర యేసన్న పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బల్గెర యేసన్న ఆధ్వర్యంలో సోమవారం మండ లంలోని మిట్టదొడ్డి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ సీనియర్ నాయకులు ఇస్సాక్ సహకారంతో నూత నంగా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీని ఉద్దేశించి జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మనేయులు, ముక్కెరన్న, ఎమ్మార్పీఎస్ గట్టు మండల ఇన్‌చార్జి మాట్లాడారు.వచ్చేనెల 6వ తేదీన గద్వాల జిల్లా కేంద్రం లో జరిగే మాదిగల సన్నాహక సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా గట్టు మండలం తరపున అన్ని గ్రామాల నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు వారి ,కార్య వర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మాదిగల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు మిట్టదొడ్డి గ్రామ అధ్యక్షుడిగా రాజు, అధికార ప్రతినిధిగా సునీల్, ప్రధాన కార్యదర్శిగా ఇజ్రయేలు, కార్యదర్శిగా మధు,కార్యవర్గ సభ్యులుగా ఇమ్మాని యేలు, ఇస్సాక్, యాదగిరి, శ్రీనాథ్, తిమ్మప్ప గట్టు, విజయ్, ప్రభుదాస్, అశోక్, సునీల్,అనిల్,ఇశ్రాయేలు, రామన్న, రాజు, అబ్రహాం, చంద్ర ,మధు, జయపుత్ర, సుందరాజు, చిన్న రాజు, రాముడు, నాగరాజు, దేవదాస్‌లను ఎన్నుకున్నారు.

కురుమలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



మగనూర్ : గొల్ల కురుమలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చెప్పారు. సోమవారం నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం కొల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొల్ల కురువ సోదరులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొల్ల కురువ సోదరులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. అదేవిధంగా గొల్ల కురువలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మొత్తం 12 యూనిట్ల గొర్లను కురుమయాదవ్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, మాగనూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కే ఎల్లారెడ్డి, అమ్మపల్లి నరసింహ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా ..
ఓటర్ జాబితా సిద్ధం చేయాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : ఓటర్ జాబితా తప్పులు లేకుండా సిద్ధం చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో తహసీల్దార్‌లు , సెక్టోరియల్ అధికారులతో పోలింగ్ స్టేషన్ డీటెయిల్స్, ఓటర్ జాబితా పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ రూట్లలో ఎంత మంది బీఎల్వోలు, సూపర్వైజర్లు ఇంటింటి సర్వే నిర్వహించారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 21న విడుదలైన డ్రాఫ్ట్ జాబితా ప్రకారం వాటిలో ఓటర్ల వివరాలు నమోదు మార్పులపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి సర్వే వెళ్లినప్పుడు18 సంవత్సరాల పైబడిన వారిని తప్పక నమోదు చేయాలన్నారు. ఇంటిలో ఉన్నారా లేదా ఎక్కడికైనా షిఫ్ట్ అయ్యారా తదితర వివరాలు నమోదుచేసి మరణించిన ఓటర్లు ఉంటే వారి డెత్ సర్టిఫికేట్ తీసుకుని ఓటర్ జాబితాలో వారి పేరు తొలగించాలన్నారు. ప్రతి బీఎల్ఓ ఇంటింటి సర్వేలో పూర్తి సమాచారం సేకరించి తప్పులు లేకుండా ఓటర్ జాబితా నమోదు చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ , రిసెప్షన్ సెంటర్ దత్త కాలేజీ లో ఉంటదని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ తహసీల్దార్ రాణప్రతాప్ సింగ్, ఖలీల్ అహ్మద్ ,ఏఈ ఇరిగేషన్, వెంకట్రావ్ ఎంపీడీఓ, రామకోటి ఏవో ఆర్డీఓ ఆఫీస్, ఎన్. ప్రసాద్, విజయ్ కుమార్, నారాయణ డీటీ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లుగా నమోదు చేసుకోవాలి..

అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదుపై విద్యార్థినీ విద్యార్థులకు ఓటు నమోదు పై కలెక్టర్ అవగాహన కల్పించారు. కళాశాలలో 61 మంది పేర్లు ఇచ్చారని 125 మంది రావాలని మొత్తం అసైన్ చేయాలని ఆదేశించారు. ఇంకా మీ స్నేహితులు బంధువులు ఎవరున్నా వారిని ఓటుపై అవగాహన కల్పించి నమోదు చేయించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి తాహసిల్దార్ రాణా ప్రతాప్ సింగ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు మోటార్ బైకులు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



జోగులాంబ గద్వాల : భవన నిర్మాణ కార్మికులకు మోటార్ బైకులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వం తక్షణమే అర్హులైన ప్రతి ఒక్కరికి మోటార్ బైకులు, స్కూటీలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి జేసీకి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని భవన నిర్మాణ , ఇతర కన్స్ట్రక్షన్ వర్కర్లకు తెలంగాణ ప్రభుత్వం మంత్రి అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రంలో నిర్మాణ రంగ కార్మికులకు లక్ష బైకులు ఇస్తామని ప్రకటన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి రూ.5000ల పెన్షన్. కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి సొంత ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. 1996 నిర్మాణ కార్మికుల చట్టం 1979 వలస కార్మికుల చట్టాలను పునరుద్ధరించాలని, కొత్త కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునే కార్మికుల వేలిముద్రలు కాకుండా ఐరిస్ పద్ధతిని పెట్టి నమోదు చేయాలని, సెస్ ద్వారా వసూలు చేసిన డబ్బులను కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు పెట్టాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జీ. మురళి, క్రిష్టఫర్, సిఐటియు నాయకులు సీతారాములు, మోష , సామేలు ప్రభుదాసు, ఆంజనేయులు , భవన నిర్మాణ కార్మికులు ఆనందు , నర్సింలు, రాజు, కృష్ణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ ఏ ఎఫ్) ర్యాలీ



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలో రానున్న ఎలక్షన్స్, వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా శనివారం పట్టణంలోని వీధులలో రాపిడ్ యాక్షన్ (ఆర్ ఏ ఎఫ్) ఫోర్స్, పోలీసులతో కవాతు నిర్వహించారు. ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ ను నిర్వహించి నట్లు ఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. డీఎస్పీ నారాయణపేట పోలీసులతో కలిసి జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నుంచి ప్రారంభించి సివిల్ లైన్, హజ్ కాన్ పేట, మూల హనుమాన్ దేవాలయం నుంచి బ్రాహ్మణవాడీ, శాంతినగర్, సుభాష్ రోడ్, బువ్వమ్మ గుట్ట, లాల్ మజీద్, గుడ్ లక్ కమాన్, బాహర్ పేట , పళ్ల హనుమాన్ దేవాలయం మీదుగా జంగిడి గడ్డ, పోచమ్మ దేవాలయం, గణేష్ మార్గ్, సరాఫ్ బజార్, సెంటర్ చౌక్, వీర సావర్కర్ చౌరస్తా, ఎస్పీ ఆఫీస్ వరకు రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు, వివిధ పండుగలు (గణేష్, మిలాద్ ఉన్ నబి) ఉన్నందున జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత కల్పించడానికి వీధుల గుండా రూట్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడటానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపడుతున్నామని అందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కే. సత్యనారాయణ, ఆర్ ఏ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాహుల్, సీఐలు శ్రీకాంత్ రెడ్డి, రాబిన్ బాబు, సూరజ్, ఆర్ ఐ శేఖర్ బాబు, ఎస్సైలు విజయ్ కుమార్, బద్రినాథ్, ఆర్ ఏ ఎఫ్ ఫోర్స్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి..



నారాయణపేటటౌన్ : సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ హర్ష కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నాయకులు ఎదిరింటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 2022లో 104 వాహనాలను పూర్తిగా నిలిపివేసిన తర్వాత పిహెచ్సి, సిహెచ్సి, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్నామని డీఎస్సీ ద్వారా రోస్టార్ పాయింట్లుతో 2008లో నియమించారని కనుక బేషరతుగా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. గత నాలుగు నెలల నుండి వేతనాలు పెండింగ్లో ఉండడం కారణంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నమని తెలిపారు. ఏజెన్సీ ద్వారా కాకుండా ప్రభుత్వం నేరుగా వేతనాలను చెల్లించాలని, పీఎఫ్ , ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ గౌడ్, కృష్ణయ్య,వెంకటేష్,సత్య కుమార్,రేణుకా స్వామి, రవికుమార్ బి.రాఘవేందర్,బాలగోపాల్ ,వసంత తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో .. 20ఏళ్ల జైలు శిక్ష



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం సజనపూర్ గ్రామానికి చెందిన కొంకలి ఆనంద్ తండ్రి కిష్టప్ప అను నేరస్తుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.21 వేల జరిమానా, బాధితురాలికి 5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సోమవారం నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తీర్పు ఇచ్చారు. కేసు పూర్వపరాలు డిసెంబర్ 22, 2021న సజనాపూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలిక తల్లి దామరగిద్ద పోలీస్ స్టేషన్లో తన కూతురుని అదే గ్రామానికి చెందిన కొంకలి ఆనంద్ అనే వ్యక్తి మాయ మాటలు చెప్పి ప్రేమిస్తున్నానని అనేకసార్లు మైనర్ బాలిక పై అత్యాచారం చేశాడని, దీంతో తన కూతురు గర్భం దాల్చిందని బాధితురాలు అడుగగా ఆనంద్ తనను బలవంతంగా రేప్ చేశాడని తెలిపింది. ఇట్టి విషయంపై నేరస్తుని తల్లిదండ్రులను తన కూతురిని పెళ్లి చేసుకోవాలని కోరగా.. పెళ్లి చేసుకోను ఏం చేసుకుంటారో చేసుకోమని అని తెలుపగా దామరగిద్ద పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేశారు. అప్పటి ఎస్సై గోవర్ధన్ ఎఫ్ఐఆర్ జారీ చేసి అప్పటి నారాయణపేట సీఐ శ్రీకాంత్ రెడ్డి ఈ కేసులో దర్యాప్తు చేసి నేరస్తులపై చార్జిషీటు ఫైల్ చేయగా మురళి కృష్ణ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ కసులో 11 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు. ప్రస్తుత నారాయణపేట సీఐ రవి బాబు, ఎస్సై శ్రీనివాస రావు , కోర్ట్ డ్యూటీ అధికారులు విజయ్ కుమార్, ఎల్లప్ప లు సాక్షులకు సమన్స్ తామీలు చేశారు. బాలకృష్ణ కోర్టులైజర్ ఆఫీసర్ సాక్షులకు బ్రీఫింగ్ చేశారు. కోర్టులో ప్రవేశపెట్టి నేరస్తుడికి శిక్ష పడే విధంగా చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీఎన్ .వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేరస్తునికి శిక్ష పడే విధంగా కృషిచేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళి కృష్ణ, సీఐ లు శ్రీకాంత్ రెడ్డి, రవి బాబు, ఎస్సై లు గోవర్ధన్, శ్రీనివాస్ రావు లు , కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ విజయ్ కుమార్, ఎలప్ప, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణలను ఎస్పీ అభినందించి రివార్డు ప్రకటించారు.

భూస్వాముల గుండెల్లో పరుగులు..

- సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి

జోగులాంబ గద్వల : గద్దర్ తన ఆటపాట మాటలతో భూస్వాముల గుండెల్లో పరుగులు పెట్టించాడని సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని బాల్ భవన్లో గద్దర్ సంస్మరణ సభ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించగా పాశం యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి బాల భవన్ వరకు కళాకారులు డప్పుల చెప్పులతో ర్యాలీ నిర్వహించారు పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు కళాకారులు తమ ఆటపాటలతో సభకు వచ్చిన వారిని ఉత్తేజపరిచారు

సభ్యత్వ నమోదు

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో సోమవారం అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు కనకరాయుడు సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నరసింహులు , తిమ్మప్ప, ఖాసీం, బషీర్ , ఖాజా, ఆరీఫ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి : ఎంపీటీసీ



ఊట్కూర్ : తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం చిన్న పొర్ల గ్రామ ఎంపీటీసీ రవి ప్రసాద్‌రెడ్డి , బీ ఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎస్.ఎం షకీల్‌లు నారాయణపేట ఆర్టీసీ సీఐను కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తమ గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని , పలు కారణాల రీత్యా ఆర్టీసీ అధికారులు బస్సును గ్రామానికి నిలిపివేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రయాణికులు, విద్యా ర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు స్పందించి తమ గ్రామానికి హైదరాబాద్ బస్సుతో పాటు మక్తల్, నారాయణపేటకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

ఆర్థిక సాయం

ఊట్కూర్ : మండలకేంద్రానికి చెందిన పుగ్గలి రాజు సతీమణి భాగ్యశ్రీ వెల్ నెస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని కొత్తకోట సీత దయాకర్ రెడ్డి దృష్టికి అభిమానులు తీసుకు వెళ్లడంతో ఆమె స్పందించి చికిత్స నిమిత్తం తనయుడు కొత్తకోట సిద్దార్థ రెడ్డి చేతుల మీదుగా చికిత్స పొందుతున్న భాగ్యశ్రీకుటుంబసభ్యులను పరమర్శించిరూ.20వేలఆర్థిక సాయం అందజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపీడీఓ

క్రిష్టా : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీడీఓ యశోదమ్మ పేర్కొన్నారు. సోమవారం క్రిష్టా ఎంపీడీవోగా యశోదమ్మ బాధ్యతలు స్వీకరించారు. మరికల్ మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో యశోదమ్మ క్రిష్టా ఎంపీడీవోగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే మండల పరిషత్ నూతన ఎంపీఓగా రామన్న కూడా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో శ్రీనివాసులు మరికల్ ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు.

పనులను అడ్డుకుంటున్నది కాంగ్రెస్ నాయకులే : కొడంగల్ ఎమ్మెల్యే



కోస్గి : మున్సిపాలిటీలో జరుగుతున్న వెడల్పు పనులకు అడుగడుగునా అడ్డుపడుతున్నది కాంగ్రెస్ నాయకులేనని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేసి నేషనల్ హైవే రోడ్డు పనులను జరగకుండా కేసులు వేసి అభివృ ద్ధిని కుంటున్నారని అన్నారు. జంక్షన్లను వేసి మున్సిపా లిటీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మహబూ బ్నగర్- చించోలి హైవే పనులు, ఆరుకోట్లతో సయ్యద్ పహాడ్ నుంచి ఏపీకే ఫంక్షన్ హాల్ వరకు రోడ్డు వెడల్పు పనులను రెండు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు వెడల్పు పనుల్లో నష్టపోయిన బాధితులకు సర్వే నెంబర్ 1800 లో ఎకరా ప్రభుత్వ భూమి ఉన్నదని జీవో నెంబర్ 58 కింద బాధితులకు పట్టాల సైతం అందజేస్తామని అన్నారు. 40 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాలు స్కాములను చేసిందే తప్ప ఆదాయం పెంచే మార్గాలను చేపట్టలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదాయాన్ని పెంచి ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన మహనీయుడని కొనియాడారు. కోస్గి మున్సిపా లిటీకి రూ.10 కోట్లు మంజూ రయ్యాయని, త్వరలో టెండర్లు పిలిచి అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ చైర్మన్ రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ భీమిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శశిధర్, వైస్ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు బాలేష్ మాస్టర్ శ్రీనివాస్ , బందప్ప , జనార్ధన్ , వెంకట్ , నర్సింహులు, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణను.. అప్పలపాలు చేశారు..

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డా. కురువ విజయ్ కుమార్

జోగులాంబ గద్వాల : తిరగబడదాం-తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా సోమవారం గద్వాల నియోజకవర్గం కేంద్రంలోని జమ్ములమ్మ ఆలయ ప్రాంగణం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డా. కురువ విజయ్ కుమార్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అరాచకాల మీద, దోపిడీ మీద నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాల మీద, దళితులకు, గిరిజనులకు దళిత బంధు పేరుతో చేస్తున్న మోసాలమీద, దాదాపు 5 లక్షల కోట్ల అప్పులు చేసి బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజీవ్ రెడ్డి బల్గెరా నారాయణ రెడ్డి, శంకర్, వీరబాబు, ఇసాక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు దినేష్,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, జమాల్,అన్ని మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : ప్రజా యుద్ధానికి తెలంగాణ ప్రజానీకం సిద్ధంగా ఉందని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ లకు తెలిసేలా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు గద్వాల నియోజకవర్గం వైఎస్ఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన తిరగబడుదాం - తరిమికొడదాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్, జెడ్పీ చైర్ పర్సన్ సరిత హాజరై పోస్ట్‌కార్డు ఉద్యమాని ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ లను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా సంపాదించిన డబ్బుతో రాబోతోందని, అలాంటి వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో గద్వాల కోటపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతయ్య, గట్టు కృష్ణమూర్తి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సత్యనారాయణ, గట్టు కృష్ణ, గౌస్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, రాముడు, రఫీక్, అన్వర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.